అమరుల పేరుతో 'వంకల' భూ దందాలు..!

విశాలాంధ్ర-పలాస: అమరుల పేరు చెప్పుకొని సిపిఐ ఎం.ఎల్ న్యూడెమాక్రసీ (చంద్రన్నవర్గం) జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు భూ దందాలు పేదల భూముల ఆక్రమణలు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, భార్యభర్తల తగువుల వద్ద లంచాలు దండుకోవడం వంటి ఆర్థిక ఆరాచాలకు పాల్పడుతున్నారని అదే పార్టీకి చెందిన బాలక్రిష్ణ, హేమమ్మ, కుసుమ, ఆర్.మాధవరావు, జగన్, అప్పయ్యలు ఆరోపించారు. గురువారం పలాస మండలం బొడ్డపాడు అమర వీరుల స్మారక భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దివంగత కామ్రేడ్‌లు పైల చంద్రమ్మ, జయమ్మల నుంచి వంకల మాధవరావు వరకు చేస్తున్న ఆర్థిక ఆరాచకాలను కేంద్ర, రాష్ట్ర సభ్యుల సమక్షంలో జిల్లా కమిటీలో అనేక సంవత్సరాలుగా పెడుతున్నా కమిటీ సభ్యులు మాధవరావుపై చర్యలు తీసుకోవడంలో విఫల మయ్యారని అన్నారు. ఆయన ఆరాచకాలు ఈ ప్రాంతంలో రోజురోజుకు పెరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కుమారన్న 25వ వర్ధంతి చంద్రమ్మ 3వ వర్ధంతి సభలను రెండు వర్గాలుగా ఇటీవల జరుపుకోవాల్సి వచ్చిందని, ఈ విషయాలు రాష్ట్ర కమిటీ సహాయ కార్యదర్శి శ్రీకాకుళం జిల్లా ఇన్‌చార్జీ చిట్టిపాటి దృష్టికి గత ఆగస్టులో తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అయితే రెండు వర్గాలను సమావేశ పరిచి చర్చించకుండా వంకల మాధవరావు సభకు హాజరై ఒక వర్గంను కలిసి వెళ్లిపోయారని తెలిపారు. అప్పటి నుంచి ఆయనపై ఉన్న నమ్మకాన్ని తాము కోల్పోయామని, మాధవరావు అమరుల పేరు చెప్పుకొని తన వ్యక్తిగత ఆస్తులను పెంచుకుంటూ ఆర్థిక ఆరాచకాలకు బినామీ పేరుతో భూ దందాలకు పాల్పడుతున్నారని దీనికి వ్యతిరేకంగా న్యూడెమాక్రసీ జిల్లా కమిటీ సభ్యులు నలుగురు 6 యూనిట్ల కేడర్ రాజీనామా చేశామని తెలిపారు. వంకల మాధవరావు చేస్తున్న ఆర్థిక ఆరాచకాలను వివరాలు, ఆధారాలతో సహా త్వరలో ప్రజల ముందుకు బహిర్గతం చేస్తామని హెచ్చరించారు. ఆనాటి అమరుల స్ఫూర్తితో వారి ఆశయాల సాధనలో ముందుకు తీసుకుపోతూ తమ ఆలోచనలకు అమరుల ఆశయాలకు అనుగుణంగా ఉన్న పార్టీతో కలిసి పీడిత ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

ఫిబ్రవరికి కొత్త కలెక్టరేట్ నుంచి పాలన : కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: నూతన కలెక్టరేట్ (ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్) లో వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి పాలనా వ్యవహారాలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తెలిపారు. గురువారం ఉదయం ఆయన ఆర్అండ్‌బి ఇంజనీరింగ్ అధికారులతో కలసి కొత్త కలెక్టరేట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంప్లెక్స్ నిర్మాణం తుది దశలో ఉందని, సివిల్ పనులు చివరి దశకు చేరుకున్నాయని చెప్పారు. గత నెలలో ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, జిల్లా ఇన్చార్జి మంత్రి బొత్స సత్యనారాయణ స్వయంగా పర్యటించారని, అలాగే జిల్లా మంత్రుల చొరవతో దాదాపు రూ.7.5కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులు చెల్లింపులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఆర్అండ్‌బి ఎస్ఈ పర్యవేక్షణలో పనిచేస్తున్న కాంట్రాక్టు సంస్థ ఈ డిసెంబరు నాటికి కలెక్టరేట్ కాంప్లెక్స్‌ను తుది రూపునకు తెస్తామని హామి ఇచ్చిందని, డిసెంబర్ నాటికి గ్రౌండ్‌ఫ్లోర్, ఫిబ్రవరి నాటికి మొత్తం భవనం అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారని అన్నారు. ఏడెనిమిది దశాబ్దాల చరిత్ర కలిగిన పాత కలెక్టరేట్ స్థానే ఇప్పుడు జిల్లాల పునర్విభజన తర్వాత కొత్త జిల్లాగా అవతరించిన శ్రీకాకుళం జిల్లాలో అన్ని శాఖలు ఒకే చోటకు వచ్చినట్లవుతుందని కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు.

ప్రతీవారం సమీక్షిస్తా... అంతకుముందు కలెక్టర్ నూతన కలెక్టరేట్‌లోని పలు బ్లాకులను సందర్శించారు. ఇకపై ప్రతీ వారం పనుల పురోగతిపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. పనులు అత్యంత నాణ్యతా ప్రమాణాలతో వేగంగా జరపాలని కాంట్రాక్టు సంస్థకు చెప్పారు. సెంట్రలైజ్డ్ ఏసీ, మరుగుదొడ్ల నిర్వహణ, పార్కింగ్ సౌకర్యాల గురించి పలు సూచనలు చేసారు. ఆయా డిపార్ట్‌మెంట్లకు వేర్వేరు కరెంటు మీటర్లను అమర్చాలని సూచించారు. నాగావళి నదికి కలెక్టరేట్‌కు మధ్యలో కాంక్రీటు ఫ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయాలన్నారు. పచ్చదనానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రధాన పోర్టికోకు రహదారి అనుసంధానం పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. కలెక్టరేట్ ముందు భాగంలో ల్యాండ్ స్కేపింగ్ చేసి, వంద మీటర్ల ఎత్తయిన పోల్ ఏర్పాటు చేసి, జాతీయ జెండా ఎగిరేలా తీర్చిదిద్దాలని సూచించారు. కలెక్టరేట్ లోపలి గోడలపై జిల్లా గొప్పదనాన్ని తెలిపేలా పెయింటింగ్స్ వేయించాలన్నారు. ఖచ్చితమైన నెట్ వర్క్ వ్యవస్థతో 200 మందికి సరిపడేలా పెద్ద సమావేశ మందిర నిర్మాణం రానున్న రెండు నెలల్లోపే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట రహదారులు భవనాల శాఖ ఎస్ఈ జాన్ సుధాకర్, ఈఈ రవినాయక్, డిఈ సాగర్, ఎఈ పి.టి.రాజు, సైట్ ఇన్చార్జి ప్రసాద్ చౌదరి తదితరులున్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌కు పునాది.... జగనన్న ఆరోగ్య సురక్ష పథకం - మంత్రి డా.సీదిరి

విశాలాంధ్ర-మందస : ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌కు పునాధి.. జగనన్న ఆరోగ్య సురక్ష పథకమని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. గురువారం మండలం బుడారిసింగి పంచాయతీలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కూడా గ్రామాల్లోకి వైద్యులను పంపించలేదని, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రజలందరు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఇంటింటికి ఆరోగ్య సర్వే చేయించి గ్రామాల్లోకి వైద్యులను పంపించి ప్రజల ఆరోగ్యానికి రక్షణ కల్పించాలని చూస్తున్నారని అన్నారు. భవిష్యత్‌లో ప్రతి ఒక్కరికి వైద్యసేవలు అందించే అవకాశముంటుందని, ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని ఎవరికైనా సమస్యలుంటే వారికి మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. ప్రజా ఆరోగ్య వ్యవస్థ కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించిందని, దీంతో విలేజ్ హెల్త్ క్లీనిక్‌లు నిర్మించడంతో పాటు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే రాష్ట్రం కూడా ఆరోగ్యవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజల సొమ్ము దోచుకున్నారని, అందుకే వారికి రాష్ట్రాభివృద్ధి చెందడం ఇష్టం లేదని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమం అందిస్తుంటే టీడీపీ నాయకులు మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి డొక్కరి దానయ్య, సర్పంచ్ సురేష్ పాణిగ్రహి, వైసీపీ జిల్లా కార్యదర్శి దల్లి జానికిరావురెడ్డి, ఎంపిడివో తిరుమలరావు, ఎంపిటిసి సీర లోకనాధం, అభిరామ్‌కుమార్, బృందావన్, ఢిల్లీలతో పాటు వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష... పేదవారికి రక్ష

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: సరుబుజ్జిలి మండలంలోని కొండవలస గ్రామంలో గురువారం మండల ఎంపీపీ ప్రతినిధి కే వి జి సత్యనారాయణ అధ్యక్షతన వైసీపీ మండల అధ్యక్షులు బెవర మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎల్. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ. పల్లె ఆరోగ్యమే రాష్ట్ర భవిష్యత్తుకు మూలమనే సందేశాన్ని జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ముఖ్యమంత్రి తెలియజేసినట్లు అందరూ భావించాలని అన్నారు. పల్లెల్లో వ్యవసాయ పనుల్లో బిజీగా ఉండే వ్యవసాయ కూలీలు, అనారోగ్యం పాలైనప్పటికీ పట్టణానికి వెళ్లేందుకు సమయం సరిపోక, వ్యవసాయ పనుల్లోనే కాలం గడుపుతున్న వ్యవసాయ కార్మికులకు, తమ వద్దకే వచ్చి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వారి ఆరోగ్యాన్ని చక్కదిద్దడం అభినందనీయమని. ఇటువంటి కార్యక్రమం జగన్మోహన్ రెడ్డి మాత్రమే చేయగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో సాధరణ ఓపిలు, కంటి ఓపిలు, వివద టెస్టులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల కోఆర్డినేటర్ అత్తులూరి రవికాంత్, వైస్ ఎంపీపీ. లావేటి అనిల్, మండల పి హెచ్ సి డా. గౌతమ్, డా. రామలక్ష్మి సరుబుజ్జిలి పి హెచ్ సి డా.ఎం. సంతోష్, స్పెషలిస్ట్ డాక్టర్స్, హెల్త్ సూపర్వైజర్స్, ఎం.ఎల్.హెచ్.పి, ఆశ కార్యకర్తలు, వైసిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్‌కు చాకిపల్లి విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-టెక్కలి:టెక్కలి మండలం చాకపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రధాన ఉపాధ్యా యులు ఎం.అనురాధ తెలిపారు. ఎంపికైన విద్యార్థులు వైఎస్ఆర్ కడప జిల్లా మేధా డిఫెన్స్ అకాడమీ మైదుకూరులో జరగబోయే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ వాలీబాల్ అండర్- 17 పోటీలలో పాల్గొంటారని ఎంపికైన విద్యార్థులు బొమ్మాళి అను, బోంగు లహరి ఇద్దరు 10వ తరగతి విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు పి.జగదీశ్వరరావు, కె.దాలయ్య, కె.నారాయణరావు, కె.మురళీకృష్ణ, పి.చిన్నారావు, పి.ఋషి, బి.ఆనందరావు, ఆర్.జ్యోతి, కె.సుధా రాణి, సిహెచ్.భారతి, టి.వైకుంఠరావు, ఎం.మోహిని, వ్యాయామ ఉపాధ్యాయుడు బాడన నారాయణరావు, పీఈటి రమేష్, క్రాంతి, పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

ప్రజా అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తా...

కొత్తూరులో సిరిపురం సంకల్ప యాత్ర

విశాలాంధ్ర-కొత్తూరు : రానున్న ఎన్నికల్లో పాటపట్నం నియోజకవర్గం నుండి ప్రజా అభ్యర్థిగా పోటీ చేస్తాను నన్ను ఆశీర్వదించండి అని ప్రముఖ విద్యావేత్త సుపరిచితులు సిరిపురం తేజేశ్వరరావు అన్నారు. తాను గత 16 రోజులుగా నియోజక వర్గంలో నిర్వహిస్తున్న ప్రజా సంకల్ప యాత్రలో బాగంగా గురువారం ఆయన కొత్తూరు మండలంలో పలుగ్రామాల్లో ఈ యాత్ర సాగింది కొత్త పోన్నూటూ రు, మాకువరం, కుద్దిగాం, వీర నారాయణపురం, మాతల, నివగాం, వసప, వసప కాలనీ, కుంటిభద్ర, సిరుసువాడ, కొత్తూరు, మహసింగి, పారాపురం గ్రామాల్లో సిరిపురం తన అనుచరులతో ప్రజా సంకల్పయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలస పాలకులు, వారసత్వ పాలకులు పాలనలో పాతపట్నం నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధి జరగలేదు తను పోటీలో ఉంటా నమ్మి ఓట్లేసి గెలిపిస్తే నియోజకవర్గానికి ఎలా అభివృద్ధి చేసేదే ప్రజలకు సిరిపురం ప్రజా సంకల్ప యాత్రలో వివరించారు. వివిధ నినాదాలు, స్థానికేతరులు వద్దు వలసపాలకులు అసలే వద్దు మనపాలన మనం చేసుకోలేమా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేద్దాం లాంటి స్లొగన్స్‌తో గల ప్లే కార్డులు ధరించిన సిరిపురం టీమ్ గ్రామాల్లో బెనార్లుతో ర్యాలీ నిర్వహించారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యత

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : సంక్షేమం, సుపరిపాలన, అభివృద్దే లక్ష్యంగా సాగుతున్న... ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఆంధ్రప్రదేశ్ పాలన ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ అధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కేందీకృత సుపరిపాలన ప్రయోజనాలు... సంక్షేమ పథకాలను ప్రజల గడప వద్దకే చేరుస్తోం దని జెడ్పీ ఛైయిర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మున్సిపల్ ఛైయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, వై.సి.పి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పిరియా సాయిరాజ్‌లు అన్నారు. గురువారం మండలంలో మండపల్లి, మున్సిపాలిటీలో పంజావీధి మున్సిపల్ ప్రైమరీ పాఠశాలలో ఆరోగ్య సురక్ష శిభిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంతో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి కుటుంబంలో పెద్దలు, మహిళలు, పిల్లల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ గత నాలుగున్నరేళ్ళుగా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఇంటి వద్దకే వైధ్యాన్ని అందివ్వడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో 5 నుండి 15వార్డులకు సంబంధించిన 530మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ ఛైర్మన్ దుక్క లోకేశ్వర రావు, ఎంపీపీ బోర పుష్ప, జడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, సర్పంచ్ పిట్ట శేషమ్మ, పిట్ట మామయ్య, కారంగి మోహనరావు, ఉప్పాడ రాజు, పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్ర, రాంపత్ని చిట్టిబాబు, పలువురు కౌన్సిలర్లు, మండల అధికారులు, వైద్య సిబ్బంది,సచివాలయ సిబ్బంది, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

వరకట్న వేధింపులకు వివాహిత మృతి

విశాలాంధ్ర-నరసన్నపేట : వరకట్న వేధింపులకు వివాహిత మృతి చెందింది. స్థానిక శ్రీదేవి థియేటర్ సమీపంలో వున్న మారుతీనగర్ కాలనీలో బుధవారం రాత్రి వివాహిత మహిళ కిరోసిన్ పోసుకొని మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. వివరాల్లోకి వెళితే.. గురువారం పోలీసుల కథనం ప్రకారం కాలనీకి చెందిన పొడుగు నవ్య(27) అత్తవారింట్లోని బాత్రూమ్‌లో కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. మృతురాలు నవ్య భర్త, పొడుగు సంతోష్‌కుమార్ 2019వ సంవత్సరంలో నరసన్నపేట పట్టణంలో జోగిపేటకు చెందిన నవ్యను వివాహమాడారని, వారిరువురికి ఒక బాబు జితిన్ వున్నారని అన్నారు. పెళ్ళయిన దగ్గర నుండి మృతురాలు అత్త, హేమలతతో పాటు ఆడపడుచులు, కొత్తకోట మాధవి, జామి లక్ష్మిలు కట్నం డబ్బులు కోసం తీవ్ర ఒత్తిడికి గురి చేశేవారని తెలిపారు. కన్నవారింటి నుండి అత్తవారింటికి బుధవారం వచ్చిన నవ్యను వీరందరూ డబ్బులు కోసం తీవ్రంగా ఒత్తిడి చేయటంతో, ఆమె ఈ ఘాతుకానికి పాల్పడిందని అన్నారు. ప్రమాద వార్త తెలుసుకున్న వెంటనే గురువారం ఉదయం ఎస్.ఐ, సింహాచలం, సి.ఐ, బి.ప్రసాదరావు, డిఎస్పీ, టి.బాలచందర్‌రెడ్డి సంఘటనా స్థలానికి వచ్చి, వివరాలు మృతురాలు నవ్య తల్లితండ్రులైన నారాయణశెట్టి గోవిందరావు, లక్ష్మిలతో మాట్లాడి, సేకరించారు. అలాగే క్లూస్ టీం వచ్చి, ఆధారాలు సేకరించారు. కేసును ఏఎస్ఐ, బి.తులసినాయుడు మృతురాలు నవ్య భర్త, సంతోష్‌కుమార్, ఆయన తల్లి, హేమలత, అక్కచెల్లెళ్ళు, కొత్తకోట మాధవి, జామి లక్ష్మిలపై నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

పరిశ్రమ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ యుఎన్.బి.రాజు

విశాలాంధ్ర-రణస్థలం : నిరుద్యోగ యువతి, యువకులు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అరబిందో పరిశ్రమ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ యుఎన్ బి రాజు కోరారు. గురువారం మండలంలో వరిశాం గ్రామంలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ సర్టిఫికేషన్ శిక్షణ కార్యక్రమాన్ని అరబిందో పరిశ్రమ నిర్వ హిస్తుంది. ఈ శిక్షణలో ఎంఎస్‌సి చదివిన విద్యార్థు లకు ఫార్మా పరిశ్రమకు కావల్సిన అర్హతలకు గత 4 నెలలుగా 9 బ్యాచ్‌ల 30 మంది విద్యార్థులకు శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా యుఎన్‌బి రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువకులు పరిశ్రమలకు కావల్సిన నైపుణ్యాలను మెరుపర్చుకోవాలని కోరారు. ఇటువంటి అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలన్నారు. అనంతరం యువతకు శిక్షణ సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అరబిందో పరిశ్రమ ప్రతినిధులు డా॥ రమా శ్రీనివాస్, కె.కమలాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ : మంత్రి ధర్మాన ప్రసాదరావు

విశాలాంధ్ర-గార : వాడాడ పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష పేరిట నిర్వహించిన వైద్య శిబిరాన్ని రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు సందర్శించారు. ఇక్కడి రోగులతో మాట్లాడారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వైద్యానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. ముఖ్యంగా గ్రామాలలో ఉండే ప్రజానీకానికి ప్రభుత్వ వైద్యాన్ని అందుబాటులో తెచ్చేందుకు కృషి చేస్తోంది. విద్య వైద్య రంగాలకు సంబంధించి నిధుల కేటాయింపు కూడా అత్యధికంగానే ఉంది. ముఖ్యంగా విద్య పేరిట మిగిలిన రాష్ట్రాల కన్నా ఎక్కువ శ్రద్ధ తీసుకుంటున్న సర్కారు మనది. ఇక్కడ ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన ఫలితాలు అన్నీ ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తి ఇచ్చేవిధంగా ఉన్నాయి. అలానే వైద్యానికి సంబంధించి కూడా ఇవాళ విలేజ్ క్లినిక్ ఏర్పాటుకు కృషి చేశాం. అలానే ఇంటింటికీ తిరిగి ఆరోగ్య సర్వే చేయిస్తున్నాం. అలానే మందులు పంపిణీ చేస్తున్నాం. ఇంటి వద్దే ఆరోగ్య పరీక్షలు సైతం చేయిస్తున్నాం. వీటన్నింటినీ గుర్తించి సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. డిసిఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణ మూర్తి, వైద్యులు శెట్టి పద్మావతి, అర్ మనోజ్, సర్పంచ్ సుంకాన సురేష్, తేజ, ఎంఎల్సి శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను మత్స్యకారులు వినియోగించుకోవాలి

భావనపాడు సర్పంచ్ బుడ్డా మోహన్ రెడ్డి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ప్రభుత్వం మత్స్యకారులకు అందిస్తున్న సబ్సిడీ పథకాలను మత్యకారులు వినియోగించుకోవాలని భావనపాడు పంచాయతీ సర్పంచ్ బుడ్డా మోహన్ రెడ్డి అన్నారు. గురువారం మత్స్యకారులకు సంబంధించిన బోట్లకు సబ్సిడీతో కూడిన ఆయిల్ కార్డులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మత్స్యకారులు ప్రభుత్వం నుంచి పొందుతున్న పథకాలు ద్వారా లబ్ధి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఎఫ్డిఓ ధర్మరాజు పాత్రో, స్థానిక సచివాలయం మత్స్య శాఖ అసిస్టెంట్ దామోదర, భావనపాడు సాగర మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు ఆదినారాయణ, పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ గోరకల దుర్గారావు, మత్యకారులు తదితరులు పాల్గొన్నారు.

సర్వే శాఖ కమీషనర్‌ను కలిసిన గ్రామ సర్వేయర్ల సంఘం

విశాలాంధ్ర -రణస్థలం: శ్రీకాకుళం జిల్లా, తెప్పలవలస గ్రామ సచివాలయం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంకు జగనన్న ఆరోగ్య సురక్ష నోడల్ అధికారి, సర్వే సెటిల్మెంట్స్ మరియు భూ రికార్డుల శాఖ కమిషనర్ సిద్ధార్ధ్ జైన్ హాజర య్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీ సర్వే లో కీలక పాత్ర వహిస్తున్న గ్రామ సర్వేయర్స్ తరపున ఆంధ్రప్రదేశ్ గ్రామ సర్వేయర్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బూరాడ మధుబాబు సర్వే శాఖ కమిషనర్ సిద్దార్థ్ జైన్ కలిసి గ్రామ సర్వేయర్స్ ఎదుర్కొంటున్న పలు సమస్యల పట్ల వినతిపత్రం ఇవ్వడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు బూరాడ మధుబాబు గ్రామ సర్వేయర్ల గ్రేడ్ 1 ఖాళీల వివరాలు ప్రకటించడం మరియు వివిధ రీ సర్వే సంబంధిత సమస్యల కోసం ఒక్కొక్కటిగా కమిషనర్ వారితో ప్రస్తావించారు. కమిషనర్ సిద్దార్థ్ జైన్ సానుకూలంగా స్పందించి కష్టపడి పని చేస్తున్న వారికి ఎటువంటి సమస్యలు ఉన్నా పరిష్కరిస్తామని, గ్రామ సర్వేయర్ల గ్రేడ్ 1 ఫైల్ కోసం పూర్తి సమాచారంతో ఆఫీస్ కి హాజరయ్యి వివరించాలని రాష్ట్ర అధ్యక్షులుకి సూచించారు.

మా బాబుని ఆదుకోండి...

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని మాణిక్యపురం గ్రామానికి చెందిన జుజ్జిస్టి బిసాయి, కవిత బిసాయి దంపతుల రెండున్నర సంవత్సరాల కుమారుడు బిసాయి అరవ్ హెచ్ ఎల్ హెచ్ అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్నడు. కొన్ని నెలల క్రితం అరవ్‌కు రోజురోజుకు నీరసంగా రూపం తెల్లబడటం గమనించి దగ్గర్లో ఉండే ప్రైవేట్ ఆస్పత్రిలో చూపించగా ఫలితం లేకపోవడంతో రాయపూర్ లోని ఎయిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ వైద్యులు బాబుని పరీక్షించి తలసేమియా మేజర్ అని వైద్యులు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం ముంబయిలో గల వడియా చిల్డ్రన్స్ ఆస్పత్రికి తరలించమని వైద్యులు తెలిపారు.వడియా చిల్డ్రన్ ఆస్పత్రికి తీసుకొచ్చి అరవ్‌కు వైద్య పరీక్షలు నిర్వహించి హెచ్‌ఎల్‌హెచ్ వ్యాధితో బాధపడుతున్నాడని కుటుంబ సభ్యులకు తెలిపారు.వెంటనే బోన్ మేరో ట్రాన్స్ ప్లాంట్ చేయాలని వైద్యులు తెలిపారు. చికిత్సకు ఇరవై లక్షలు వరకు ఖర్చు అవుతుందని వీలైన త్వరగా డబ్బులు సమకుర్చలని వైద్యులు తెలిపారు.నిరుపేద కుటుంబానికి చెందిన జుజ్జిస్టి బిసాయి కుటుంబానికి ఎలాంటి ఆస్తులు లేవు దురదృష్టవశస్తు జుజిష్టి తల్లిదండ్రులు అనారోగ్యంతో మృతి చెందగా కిడ్నీ మహమ్మారితో బాధపడుతూ తోబుట్టువులు కాలం చెల్లించారు. ఆర్థికంగా ఎటువంటి ఆధారం లేని నిరాధార కుటుంబం పొట్టకూటి కోసం బిలాయిలో అద్దె ఇంటిలో ఉంటు ఒక హొటల్లో రోజువారీ కూలీగా పనిచేస్తు జీవనం సాగిస్తున్నాడు.ఇప్పటికే బాబు ఆరవ్ వైద్య ఖర్చులకు చాలా డబ్బులు అప్పులు చేసి బాబుకు వైద్యం అందించామని తెలిపారు.కుమారుని వైద్యానికి 20లక్షల రూపాయలు ఖర్చవుతుందని అంత పెద్ద మొత్తం ఖర్చు చేసే ఆర్థిక స్తోమత తమకు లేదని అరవ్ తండ్రి జుజ్జిస్టి వాపోతున్నాడు. దాతలు ఉదారంగా స్పందించి తమ బిడ్డకు ప్రాణదానం చేయాలని పుట్టెడు దుఃఖంతో ప్రాధేయ పడుతున్నారు.అరవ్ కు ఆర్థికంగా సహాయం చేయవలసిన దాతలు, స్వచ్ఛంద సంస్థలు ఫోన్ పే, గూగుల్ పే 8962337234 ఇండియన్ బ్యాంక్ నంబర్ 50348972923 ఐ ఎఫ్ యస్ సి కోడ్ ఐడిఐబి000బి784 కు ఆర్థికసాయం అందించాలని కోరారు.

ట్రాఫిక్ స్టేషన్లో వార్షిక తనిఖీలు : ఎస్పీ రాధిక

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: వార్షిక తనిఖీలు లో భాగంగా గురువారం ఉదయం జిల్లా ఎస్పీ జి ఆర్ రాధిక ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ను సందర్శించారు. ఇందులో భాగంగా ఆమె ముందుగా పోలీస్ సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పలు ముఖ్యమైన రికార్డులును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీకాకుళం పట్టణ కేంద్రంగా ఉన్న ట్రాఫిక్ పాయింట్స్ పై అరా తీశారు. హిట్ అండ్ రన్ గురై వాహనాలు గుర్తించిందేకు అవసరమైన సీసీ కెమెరాలను ముఖ్యమైన కుదళ్ళలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లాంఘన చేసిన వారిని గుర్తించి జరిమానలు వేసి, చట్ట పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడేపే వారిపై ప్రేత్యేక దృష్టి పెట్టి కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు.దర్యాప్తు పెండింగులో ఉన్న ప్రతి కేసును పరిష్కారం చాలన్నారు.పోలీసు స్టేషన్ ఆవరణలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.సిబ్బంది వివరాలు అడిగి వారి యొక్క విధివిధానాలుపై అరా తీసారు. శ్రీకాకుళం పట్టణములో ట్రాఫిక్ పోయింట్ పెంచి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా వున్న చోట బారికేడ్లు ఏర్పాటు చేసి అతి వేగంగా డ్రైవింగ్ నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలని,ప్రమాద హెచ్చిరిక బోర్డులను ఏర్పాటు చేసి సురక్షితమైన ప్రయాణానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని ఎస్పీ తెలిపారు.అనంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ లో సరైన వాహన పత్రాలు లేక పట్టుబడిన వాహనాలను కోర్టు వారి ఆదేశాలు మేరకు వీలైనంత వేగంగా ఆయా వాహనాలను డిస్పోజల్ చేయాలనీ సూచించారు. ఎస్పీ వెంట ట్రాఫిక్ డిఎస్పి ప్రసాదరావు, ఎస్ఐ రమణ, ఎస్పీ సీసీ శివ కుమార్ ఉన్నారు.

ఒంటి కాళ్ళపై నిలబడి టీడీపీ నిరసన

విశాలాంధ్ర-పలాస: టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా కాశీబుగ్గలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు గురువారంతో 24 రోజుకు చేరుకుంది. టిడిపి నాయకులు ఒంటి కాళ్ళ పై నిలబడి నిరసన తెలిపారు. దీక్ష చేపట్టిన టిడిపి నాయకులకు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వజ్జ బాబూరావు, విఠల్ రావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, అంబటి కృష్ణమూర్తి, యవ్వారి మోహన్ రావు, సూరడ మోహన్ రావు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఇంటర్వ్యూలను సబ్ కలెక్టర్ నిర్వహణ

విశాలాంధ్ర-టెక్కలి : టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నూరల్ కమర్ గురువారం అంగన్‌వాడీ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలో టెక్కలి, కోట బొమ్మాళి, సారవకోట, పాతపట్నం, కొత్తూరు ఐదు ప్రాజెక్టులు సంబంధించిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 17 పోస్టులకు గాను 27 దరఖాస్తులు రాగా ఏ డబ్ల్యు డబ్ల్యు-05, ఏడబ్ల్యుహెచ్-11, మినీ ఏడబ్ల్యూ డబ్ల్యు-01కు ఇంటర్వ్యూలు నిర్వహించారు. వీరితోపాటు ఐసీడీఎస్ పీడీ శాంతిశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించాలి

విశాలాంధ్ర-నరసన్నపేట: క్రీడాకారులు క్రీడల్లో జాతీయస్థాయిలో రాణించాలని వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. 8వ రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ఇటీవల కర్నూలు జిల్లా మహానందిలో నిర్వహించగా, శ్రీకాకుళం జిల్లా బాలబాలికలు ఈ పోటీల్లో ప్రథమ స్థానం సాధించారు. వీరిలో నరసన్నపేట బి.సి గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి, ఎల్. మణికంఠ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనాడు. మణికంఠకు గురువారం కృష్ణదాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలాకి జెడ్పీటిసి, డా.ధర్మాన కృష్ణచైతన్య, రావులవలస సర్పంచ్, పల్లె బుల్లయ్య, ఎంపిటిసి వంచిరెడ్డి సత్యం, ప్రిన్సిపాల్, అర్చన తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలు

విశాలాంధ్ర-ఆమదాలవలస:ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో పండించిన పంటలు ల్లో అన్ని రకాల పోషక విలువలు ఉంటాయని అలాగే వీటిని వినియోగించుకోవడం వలన ఆరోగ్యాలు కూడా బాగా ఉంటాయని జిల్లా ప్రకృతి వ్యవ సాయ సిబ్బంది తెలిపారు. ప్రకృతి వ్యవసాయం లో సాగు చేసిన కూరగాయలను సిబ్బంది తీసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విభాగంలో పనిచేస్తున్న సురేష్ తను వరి పొలం గట్లపై వేసుకున్న కూరగాయ లను మేము కొనుగోలు చేశామని అన్నారు. ప్రతి ఒక్కరూ కూడా ప్రకృతి సేద్య ఆహార ఉత్పత్తులను తీసుకుని ప్రకృతి వ్యవసాయ రైతులకు ప్రోత్సాహన్ని ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది చంద్రబాను, మోహనరావు, శ్రీనివాస్, లక్ష్మునాయుడు, శోభన్, చినరాయుడు, భరత్ పాల్గొన్నారు.

స్మాల్ సర్వీస్ టు సొసైటీ ఆర్థిక సాయం



విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్: జిల్లా, టెక్కలికి చెందిన నీలంపాత్రుడి షణ్ముఖరావు రోడ్డు ప్రమాదంలో గాయపడి, స్థానిక మెడికవర్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. వృత్తిరీత్యా రోజుకూలి కావటంతో కుటుంబ పోషణకు ఇబ్బందిపడుతుండటమే కాకుండా, ఇటీవలే తలకు శస్త్రచికిత్స జరగటంతో ప్రస్తుతం ఐసీయూలో ఉన్నారు. ఇద్దరుపిల్లలతో కుటుంబపోషణ కష్టతరమని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న అతనికి స్మాల్ సర్వీస్ టు సొసైటీ సభ్యులు దాతల సహకారంతో సమకూర్చిన 10,500 రూపాయలను గురువారం అందించారని కలివరపు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్మాల్ సర్వీస్ టు సొసైటీ (ఎస్-ఎస్ఎస్) కలివరపు సూర్యప్రకాష్, బాలాజీ బాలాజీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

జగన్మోహన్‌రెడ్డిని గద్దె దించేవరకు పోరాటం ఆగదు

మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష్ణ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని గద్దె దింపేవరకు పోరాటం ఆగదని టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష్ణ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆ పార్టీ మండల అధ్యక్షుడు బోయిన రమేష్ ఆధ్వర్యంలో స్థానిక తెలుగుదేశం కార్యాలయం వద్ద గురువారం టెక్కలి నియోజకవర్గ టీడీపీ నాయకులతో కలిసి చేపట్టిన బాబుకు తోడుగా ఒక నియంత్రపై పోరాటానికి మేము సైతం అంటూ ఆయన సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి, సైకో జగన్ రక్షసానందం పొందుతున్నాడని, కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదని గుర్తుంచుకోవాలని మరో ఆరు నెలలలో నిన్ను బీహర్ జైలుకు పంపుతామని హెచ్చరించారు. అధికారం ఉంది కదా అని విచ్చలవిడిగా ప్రతి పక్ష నాయకులను వేధించడం కేసులు పెట్టడం రివైంజ్‌గా మారిందని, త్వరలోనే మా తడాఖా ఏంటో చూపుతామన్నారు. రాష్ట్రంలో అన్ని రంగాలు కుదేలవుతుంటే ఆధారాలులేని స్కామ్ల పేరుతో సీఎం జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఆరాచక పాలన సాగుతోందన్నారు. జగన్ నిరంకుశ పాలనను ప్రజలు గమనిస్తున్నారని. 2024 ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి ప్రజలే ఓటు ద్వారా తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, మట్ట సుందరమ్మ, టెక్కలి మండల పార్టీ అధ్యక్షుడు బగాది శేషు, సంతబొమ్మాళి మండల పార్టీ అధ్యక్షుడు జీరు భీమారావు, టెక్కలి మండల మహిళ అధ్యక్షురాలు మెండ దామయంతి, టీడీపీ నాయకులు సంబాళ్ళ శ్రీనివాస్, గొండు లక్ష్మణరావు, దేవాది సింహాద్రి, బాడాన రవణమ్మ, రెడ్డి అప్పన్న, హనుమంతు అప్పలరాజు, మామిడి రాము, మోడి రామచంద్రరావు తదితరులు ఉన్నారు.

పేదవాడికి కూడా మెరుగైన వైద్యం

జగనన్న ఆరోగ్య సురక్షలో టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : దేశంలోనే ఎక్కడలేని విధంగా వైసిపి ప్రభుత్వం వైద్య రంగంలో విప్లవత్మక మార్పులతో సామాన్యులకు కూడా కార్పోరేటు వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టడం జరిగిందని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. గురువారం మండలంలోగల చిన్నసాన పంచాయతీ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిభిరం నిర్వహించి డాక్టర్లచే ప్రజలకు వైద్య పరీక్షలు, రక్త పరీక్ష, బీపీతో పాటు పలు పరీక్షలే నిర్వహించి ఉచితంగా మందులు మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుపేదలకు కార్పోరేట్ సాయి వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం పేదల పాలిట వరమని అన్నారు. ప్రజల ఆరోగ్య స్థితిగతులను జల్లెడపట్టి వారి ఇష్టం మేరకు పరీక్షలు నిర్వహించి వైద్యం చేయించడం, వైద్య నిపుణులతో ఆరోగ్యం పట్ల సలహాలు, సూచనలు అందించటం జరుగుతుందన్నారు. గ్రామాలలో ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించి వారిని ఆరోగ్య వంతులుగా ఉంచడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అంగన్వాడీలు పౌష్టిక ఆహార ప్రదర్శనలను నిర్వహించారు. గర్భవతులు తీసుకోవాల్సిన ఆహారం గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ జగనన్న సురక్షలో 301 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయటం జరిగిందని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్, డిప్యూటీ తహసీల్దార్ ఆర్. మధు, స్థానిక సర్పంచ్ బోనేల పావని, బోనేల ఎల్లయ్య, బలగ సూర్యారావు,దండాసి సింహాచలం, మండల వైద్యులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

న్యూడెమాక్రసీ పార్టీ నుంచి బాలక్రిష్ణ బహిష్కరణ

జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు

విశాలాంధ్ర-కాశీబుగ్గ : పార్టీ నిర్మాణం వ్యతిరేక విచ్ఛిన్నగల చర్యలకు పాల్పడినందుకు సిపిఐ ఎం.ఎల్ న్యూడెమాక్రసీ పార్టీ జిల్లా కమిటీ ప్రాథమిక సభ్యత్వం నుంచి బాలక్రిష్ణ, కుసుమ, హేమలను బహిష్కరిస్తున్నామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు తెలిపారు. గురువారం కాశీబుగ్గలో జుత్తు వీరాస్వామి అధ్యక్షతన కమిటీ అత్యవసర సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆమోదంతో వారి బహిష్కరణ కొనసాగుతుందని, గత ఆరు నెలలుగా వీరు వేరే పార్టీ నిర్మాణాలతో రహస్యంగా సంబంధం పెట్టుకొని కోవర్టు పని చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా కార్యదర్శిపై చేసిన ఆరోపణలకు రాష్ట్ర కమిటీ సమక్షంలో ఆధారాలు తీసుకురావాలని, నిరూపించుకోవాలని పార్టీ సమయం ఇచ్చిందని, అయితే ఈ సమయంలో వారు నిరూపించుకోలేకపోయారని అన్నారు. పార్టీలో వీరి అరాచకాలు బయట పడతాయని, అవగాహన రాహిత్యం బయట పడుతుందని, ముందుగానే వారు రాజీనామ డ్రామా అడుతున్నారని అన్నారు. పార్టీలో సభ్యత్వం లేని వారిని కూడా వక్కనపెట్టుకొని తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని అన్నారు. త్వరలో బాలక్రిష్ణ చేసిన భూబాగోతాలను ఆధారాలతో నిరూపిస్తామని తెలిపారు. సమావేశంలో బి.కూర్మారావు, కె.సోమేశ్వరరావు, మామిడి భీమారావు, బదకల ఈశ్వరమ్మ, వినోద్‌లు పాల్గొన్నారు.

కొత్తమ్మతల్లికి రూ. 55వేలు విరాళం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ఉత్తరాంధ్ర ఇలవేల్పు, కోరిన కోర్కెలు తీర్చే కల్పవలి శ్రీ కొత్తమ్మతల్లి దేవస్థానంలో జరుగుతున్న అన్నదానికి మండలంలోగల తాటివర్తి గ్రామానికి చెందిన తర్ర మాలతి ఆలయ కార్యనిర్వాహణాధికారి వాకచర్ల రాదాకిష్ణకు గురువారం రూ. 55వేలు చెక్కును విరాళంగా అమ్మవారి సన్నిధిలో ఆందజేశారు. తన భర్త సర్గీయ తర్ర అప్పన్న జ్ఞాపకార్థం అమ్మవారి సన్నిదిలో జరుగు అన్నదానానికి రూ. 55వేలును అందజేయటం జరుగుతుందని, ఈ మొత్తం చెక్కు రూపంలో ఆలయ ఈఓను అందజేయం జరిగిందన్నారు. అమ్మతల్లి అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

8, 9 తేదీల నుంచి జీ తెలుగులో తెలుగు మీడియం ఐస్కూల్, జాబిల్లి కోసం ఆకాశమల్లే ప్రసారం

విశాలాంధ్ర-శ్రీకాకుళం : జీ తెలుగులో అక్టోబర్ 8 నుంచి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు తెలుగు మీడియం ఐస్కూల్ కార్యక్రమం, అక్టోబర్ 9 నుంచి సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 2 గంటలకు, జాబిల్లి కోసం ఆకాశమల్లె ప్రసారం చేయనున్నట్లు ఆ ఛానెల్ ప్రతినిధి తెలిపారు. తెలుగు మీడియం ఐస్కూల్ షో ఒక వినూత్నమైన కాన్సెప్ట్ రాబోతోంది. ఇందులో ఎనిమిది మంది తెలుగు మెంటర్స్, తెలుగు భాషపై ఏమాత్రం అవగాహనలేని ఎనిమిది మంది విదేశీ పోటీదారులకు తెలుగు భాషను బోధించే కార్యక్రమం ఉంటుందన్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ అప్పారావు, మహేష్ విట్టా, గోమతి, అరియానా, యష్మీ, షైమా, భద్రం, రంగస్థలం మహేష్ వంటి పాపులర్ తెలుగు కమెడియన్లు మెంటర్స్ ఉన్నారన్నారు. ఎనర్జిటిక్ యాంకర్ రవి, పండు బాబాయ్, బాలీవుడ్ బ్యూటీ సన్నీ లియోన్ లాంచ్ ఎపిసోడ్‌లో ఉంటారన్నారు. ఆసక్తికర కథాంశంతో అద్భుతమైన నటీనటులతో రానున్న జాబిల్లి కోసం ఆకాశమల్లె సీరియల్ రూపొందిదన్నారు. హార్యంక రాజవంశం యువరాణిగా పుట్టి గూడెంలో పెరిగిన ఓ అమ్మాయి కథతో జాబిల్లి కోసం ఆకాశమల్లె సీరియల్ వస్తుందన్నారు.

బీజామృతంతో విత్తన శుద్ధి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: బీజామృతంతో విత్తనశుద్ధి చేయటం వలన పంటకు సంక్రమించుకున్న తెగుళ్ల నుంచి విత్తనానికి విముక్తి కలిగించటానికి నారు ఉపయోగించే టప్పుడు ఒక ప్రాంతంలో ఉన్న వేర్లు మరొక ప్రాంతానికి వెళ్ళి బ్రతకటానికి భూమి నుంచి సంక్రమించే తెగుళ్ళు నిరోదించడానికి బీజమృతం ఉపయోగపడుతుందని సెంచూరియన్ విద్యార్థులు ఎల్. యుగంధర్, ఎం. జీవన్, డి. దేవానంద్‌లు అన్నారు. వీరు గురువారం కోటబొమ్మాళి మండలకేంద్రంలోగల సంతమట్టి వద్ద బీజామృతంతో విత్తనశుద్ధిపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వీరు రైతులతో మాట్లాడుతూ పొలంలో విత్తనాలను విత్తుకోవటానికి ముందు విత్తనాలను ఈ బీజామృతంతో శుద్ధి చేయడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యం

స్థానిక సంస్థల శాసన మండలి సభ్యులు నర్తు రామారావు

విశాలాంధ్ర-కవిటి: జగనన్న సురక్ష పథకంతో ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్య రక్షగా ఉంటుందని స్థానిక సంస్థల శాసన మండలి సభ్యులు నర్తు రామారావు అన్నారు. ఈ మేరకు గురువారం కవిటి సచివాలయం-3(చిన్న ఎర్ర గోవింద పుట్టుగ)లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న ప్రజలకు ఉచితంగా వైద్య తనికీలు నిర్వహించి, మందులు పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రజల ఇళ్ల వద్దకే డాక్టర్లు వచ్చి అన్ని రకాల ఆరోగ్య తనిఖీలు నిర్వహిస్తున్నారని అన్నారు. అనంతరం ప్రజల్లో తాను ఒకడిగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ రామారావు ఆరోగ్య తనిఖీలు చేయించుకున్నారు. అనంతరం ప్రజలకు ప్రభుత్వం సరఫరా చేసిన మందులను పంపిణీ చేశారు. అంగన్వాడీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫుడ్ స్టాల్‌ను పరిశీలించారు. గర్భిణీలకు, బాలింతలకు పోషకాహార కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కవిటి మేజర్ పంచాయతీ సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మండల కోఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యులు పూడి నీలాచలం,ప్రజా ప్రతినిధులు, అన్నిశాఖల అధికారులు, వైకాపా నాయకులు, వైద్య సిబ్బంది, సచివాలయం ఉద్యోగులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఏపీ హార్టీసెట్‌లో మెరిసిన విద్యా కుసుమం

విశాలాంధ్ర-మెళియాపుట్టి: రాష్ట్ర ప్రభుత్వం బుధవారం సాయంత్రం విడుదల చేసిన హార్టీసెట్ ఫలితాల్లో రాష్ట్రంలో నాలుగవ స్థానాన్ని కైవసం చేసుకున్న పెద్ద పద్మాపురం గ్రామానికి చెందిన వంబరవెల్లి పూజిత. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళితే మెళియాపుట్టి మండలం పెద్ద పద్మాపురం గ్రామానికి చెందిన పూజిత కుటుంబ సభ్యులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దపద్మాపురం గ్రామానికి చెందిన వంబరవెల్లి వంబరవెల్లి పూజిత ఇటీవల ఆగష్టు 22వ తేదీన నిర్వహించిన హార్టీసెట్ లో 100మార్కులకు 82 మార్కులతో ఉత్తీర్ణత సాధించి, రాష్ట్రంలోనే నాల్గవ ర్యాంకు సాధించిందని, విద్యార్థిని తల్లి జ్యోతి తెలియజేస్తూ తమ కుమార్తె చిన్నప్పటి నుంచి చదువులో రాణించేదని ఇప్పుడు తన కోరిక మేరకు డిప్లొమా చదివి హార్టీసెట్ లో రాష్ట్రంలో మంచి ర్యాంకు ను సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థినీ పూజిత మాట్లాడుతూ తనకు అగ్రికల్చర్, హార్టీకల్చర్ లలో స్థిరపడాలన్నది తన కోరికని, ప్రవేశ పరీక్షలో ర్యాంకు సాధించడం చాలా ఆనందంగా ఉందని, ప్రణాళిక యుతంగా ముందుకు సాగి భవిష్యత్తులో సైతం మరింత కష్టపడి ఉన్నత చదువులు చదువుతానన్నారు. రాష్ట్రస్థాయిలో 4 ర్యాంకు సాధించిన పూజితను తల్లి, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయులు, గ్రామస్తులు, ప్రతి ఒక్కరూ పూజిత ను అభినందిస్తున్నారు.

కిడ్నీ బాధితులకు అండగా జగనన్న ప్రభుత్వం

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 19వ వార్డు నూదికొండ గ్రామానికి చెందిన నందిగాం గణేష్ గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధ పడుతున్నారు. ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా డయాలసిస్ చేయించుకుంటున్నారు. ఇందుకు సంబంధించిన నందిగాం గణేష్‌కు ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన కిడ్నీ వ్యాధి పింఛను పదివేల రూపాయలు గురువారం వార్డు కౌన్సిలర్ ప్రతినిధి శిష్టి గోపి పంపిణీ చేశారు.

ధనుపురం ఆరోగ్య సురక్షను ఐటీడీఏ పీవో తనిఖీ

విశాలాంధ్ర-హిరమండలం: సీతంపేట ఐటీడీఏ పీవో కల్పనా కుమారి మండలంలోని దను పురం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో కల్పనా కుమారి ఆధార్ ఆరోగ్యశ్రీ కార్డులు కలిగిన ప్రతీ ఒక్కరికి వైద్య నిపుణులు తో ఉచిత వైద్యం, ఉచిత మందులు అందించాలని ఎంతటి అనారోగ్య సమస్య అయినా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత వైద్య సేవలు అందిస్తూ అందరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్నదే సీఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి జగనన్న ఆరోగ్య వైద్య సురక్ష కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలతో అన్నారు. ఈ సందర్భంగా 170 మంది రోగులకు వైద్యులు వైద్యం తో పాటు ఉచిత మందులు అందజేశారు. అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికహార స్టాల్స్‌ను తనిఖీ చేసి ప్రభుత్వం అంద జేస్తున్న పౌష్టి కహారాన్ని గర్భిణీ స్త్రీ లకు, చిన్న పిల్లలకు చక్కగా అందజేయాలనీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఓ పిఆర్డి ఎస్ వెంకటేశ్వర్లరావు, తహసీల్దార్ బి మురళీ మోహన్, మండలవైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, జె సి ఎస్ మండల కన్వీనర్ అంద వరం వెంకట్ సురేష్, వైస్ ఎంపీపీ ప్రతినిధి వి చిన్నారావు, సచివాలయ కన్వీనర్ లు రెడ్డి ఢిల్లే శ్వరరావు, రెడ్డి జగదీష్, అంగురు మన్మధరావు, మామిడి ఖగేశ్వరరావు, మామిడి బాను మూర్తి, అల్లు కృష్ణారావు, నక్క ఆనంద్, గడియ సుదీర్, గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు గుర్తింపులో రగడ

- ప్రణాళికపై డమ్మీ ఎఫ్‌ఏ పెత్తనం
- వలసల నివారణ ఆగేనా
- ఫీల్డ్ అసిస్టెంట్ తీరు ఫిర్యాదు

విశాలాంధ్ర-ఆమదాలవలస: వలసల నివారణకు ఉపాధి పనులను గుర్తించి కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం సదుద్దేశంతో ఎస్ఆర్ ఈజీఎస్ పథకాన్ని అమలు చేస్తుంది. అందు లో భాగంగానే మండలంలోని ఉపాధి పను లు గుర్తించేందుకు ముందస్తు ప్రణాళికల ప్రకారం గ్రామ సభలు మూడు రోజులుగా నిర్వహిస్తున్నారు. టి జొన్నవలస పంచా యతీ పరిధిలో ఫీల్డ్ అసిస్టెంట్ వ్యవహార శైలి పై గ్రామస్తులు మండిపడ్డారు. సభలో బినా మీ ఫీల్డ్ అసిస్టెంట్లు రగడ చేయడంతో సమా వేశం అర్ధాంతంగానే ముగిసింది. ప్రజా ప్రతి నిధిని, ప్రత్యేక ఆహ్వానితుని ఇష్టానుసారం దుర్భాషలర్థంతో గ్రామస్తులు ఫీల్డ్ అసిస్టెంట్ దన్నాన శంకరరావు తీరుపై అసహనం వ్యక్తం చేశారు. గ్రామాల్లో వలసలు నివారించేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వా రా పనులు చేపట్టేందుకు ప్రణాళిక ప్రక్రియపై గ్రామసభ గురువారం టిజొన్నవలస సచివాల యంలో ఉపాధి సిబ్బందితో నిర్వహించారు. గత ఏడాది గ్రామ తీర్మానాలతో ప్రతిపా దించిన పనుల కాకుండా అవసరం లేని చోట పనులు నిర్వహించి పనులకు రాని వారికి మస్టర్లు వేసి ఒక్కొక్క మస్టర్కి వంద రూపా యలు వంతెన ఉపాధి సిబ్బంది వసూలు చేశారని ఆరోపించారు. జంగిల్ క్లియరెన్స్ పేరుతో ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగ పరచినట్లు గ్రామస్తులు ఆరోపించారు. చిన్న జొన్న వలసలో మొండి కర్ర, మర్రిచెరువు, జగ్గిలి కోనేరు పనులలో అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఇటీవల జరిగిన సామాజిక తనిఖీల్లో వెల్లడయింది. పెద్ద జొన్న వలసలు కోనమ్మ చెరువు, గొంటివాని చెరువు పనులు పూర్తిస్థాయిలో జరగకుండానే అధిక మాస్టర్లు వేసి పనిచేసిన వారి శ్రమను దోచుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తాళ్ళవలసలో రమణయ్య చెరువు, ఎర్ర చెరువు, కోనేరు పనుల్లో కూడా బినామీ ఫీల్డ్ అసిస్టెంట్ తన చేతివాటం ప్రదర్శించారని స్థానికులు ఆరో పించారు. వచ్చే ఏడాది గ్రామాల్లో ఉపాధి పనులు గుర్తించేందుకు, గ్రామానికి, రైతు వ్యవసాయానికి పనులు గుర్తించి ప్రణాళికలో చేర్చేందుకు గ్రామసభ నిర్వహించారు. పాత పనులపై చర్చను ప్రారంభించినప్పుడు బినామీ ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్రావు పంచా యితీ ప్రత్యేక ఆహ్వానితులు కృష్ణరావు పై దుర్భాషలాడారు. దీంతో నీవు ఎవరు ఇక్కడ సమాధానం చెప్పేందుకు అని ప్రత్యేక ఆహ్వానితులు అడుగుగా నేను ఒక గ్రామా నికి ఫీల్డ్ అసిస్టెంట్ ని అంటూ బదులిచ్చారు. నిజానికి టీ జొన్నవలస పంచాయతీకి రెడ్డి అప్పలసూరి కుమార్తె రెడ్డి సూర్య కుమారి ఫీల్డ్ అసిస్టెంట్ గా నియమించారు. ఈ గ్రామంలో ఐదుగురు మేట్రీలు కూడా ఉన్నారు. కే మునగవలస ఫీల్డ్ అసిస్టెంట్ జొన్నవలసలో అజమాయిషి చలాయించి తన ఇష్టానుసారం మస్టర్లు వేసుకుని ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని కృష్ణారావు ఆరోపించారు. అభివృద్ధి ప్రణాళి కలపై డమ్మీ ఎఫ్ ఎ అజమనిషి ఏమిటి అని ఉపాధి అధికారులను ప్రశ్నిస్తే లిఖిత పూర్వకంగా ఫిర్యాదు అందిస్తే పరిశీలించి చర్యలు చేపడతామని ఉపాధి అధికారి సెలవిచ్చారు. కే మునగవలసలో ఇటీవల జరిగిన సామాజిక తనిఖీలలో ఎన్నో తప్పులు గుర్తించినప్పటికీ కేవలం 218 రూపాయలు మాత్రమే రికవరీ కి అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. జొన్నవలస లో కూడా తప్పులే జరగలేదని ఉన్నతాధికారులు సర్టిఫికెట్ ఇచ్చారు. స్థాయిలో పరిశీలించిన విజిలెన్స్ బృందం సుమారు ఈ రెండు గ్రామాల్లో 4 లక్షల వరకు రికవరీ కి సరిపడా తప్పులు ఉన్నాయని గుర్తించి మండల సభలో వివరించారు.గత ఏడాది మునగ వలస లొ 4373952 వేతనం, జొన్న వలస లో 3825644వేతనం వేతనదారులు అందించినట్లు రికార్డులలో పొందుపరిచారు. వచ్చే ఏడాదికి గాను ఎటువంటి ప్రణాళిక తీర్మానాలు లేకుండా బినామీ ఫీల్డ్ అసిస్టెంట్ రగడ కారణంగా ప్రతిపాదిత వర్కులు గుర్తించలేదు.

- బినామీ ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఫిర్యాదు... జొన్న వలస పంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్ గా రెడ్డి సూర్య కుమారి పనిచేస్తున్నప్పటికీ ఈమె కే మునగవలసలో నాలుగేళ్లుగా నివాసముంటుంది. కే మునుగవలసకు చెందిన వ్యక్తి ఇక్కడ ఫీల్డ్ అసిస్టెంట్ గా అజమాయిసీ చలాయించడంతో సర్పంచ్ గొంటి అనిల్, ప్రత్యేక ఆహ్వానితులు కృష్ణారావులు ఉపాధి ఉన్నతాధికారులతో పాటు శాసనసభాపతి తమ్మినేని సీతారాంకు వీరు చేస్తున్న అక్రమాలపై ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. పని చేయని వారి పేర్లను మస్టర్లు వేసి కష్టజీవులు వేతనానికి చిల్లులు వేస్తున్నారని వీరిపై దర్యాప్తు నిర్వహించి తీసుకునేలా ఫిర్యాదులో పేర్కొంటున్నామని తెలిపారు. ఏడాదికి మూడుసార్లు గ్రామ అభివృద్ధి, వలసల నివారణ కోసం సచివాలయ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి ప్రణాళికలోని పనులను గుర్తించాలి. బినామీ ఎఫ్ఏ లు వారు వేస్తున్న బినామీ మస్టర్లు వీటన్నింటి పైన సభాపతికి వివరించినట్లు తెలిపారు.

ప్రజల ఆరోగ్య రక్షణకే జగనన్న సురక్ష పథకం

ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ప్రజల ఆరోగ్య రక్షణకే జగనన్న సురక్ష పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాసరావు అన్నారు. గురువారం సంతబొమ్మాళి మండలం లింగూరు పంచాయతీలో స్థానిక సర్పంచ్ తై నారాయణ రావు అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాసరావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, కోట్లాది రూపాయలు వెచ్చించి పేద, బడుగు, బలహీన వర్గాలతో పాటు, అన్ని వర్గాల ప్రజలకు గ్రామాల్లోకి వచ్చి ఆరోగ్యాన్ని అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రోగులకు వైద్యాధికారులు ఉచితంగా తనిఖీలు నిర్వహించి వారికి ఉన్న ఆరోగ్య పరిస్థితులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ దువ్వాడ శనివాసరావు రోగులతో, వృద్ధులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు జీరు బాబురావు, వైకాపా పార్టీ నాయకులు వివిధ పంచాయతీలకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

చేసిన సేవలకే అవార్డు

విశాలాంధ్ర-పలాస : ప్రభుత్వ ఉద్యోగ విధి నిర్వహణలో భాగంగా వజ్రపుకొత్తూరు మండలం అక్కుపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న ముంజేటి పాపారావు కు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు లభించిందని రాష్ట్ర వినియోగదారుల సమైక్య ఉపాధ్యక్షులు లఖినాన వెంకటాచలం, గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ అన్నారు. కాశీబుగ్గలో శ్రీనివాస్ నగర్ టీచర్స్ కాలనీలో అంతర్జాతీయ టీచర్స్ డే సందర్భంగా ముంజేటి పాపారావుకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధ్యతగా పని చేసినప్పుడే అవార్డులు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో గ్రీన్ ఆర్మీ గౌరవ అధ్యక్షులు బత్తిని ఓంకార్, ఉపాధ్యాయులు అంబాల కృష్ణారావు, దాసరి శ్రీనివాసరావు, దుంపల కృష్ణమూర్తి, బోకర దుర్యోదన, నూకల హేమసుందర్‌లు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారు

జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-నరసన్నపేట: రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. గురువారం స్థానిక కళ్యాణ మండపంలో మన రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమానికి కృష్ణదాస్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన హాజరైన వలంటీర్లు, జగనన్న గృహసారధులు, కన్వీనర్లను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులందరూ జగనన్నకి ఎప్పుడు ఓటేస్తామా అని ఎదురుచూస్తున్నారని తెలిపారు. అనంతరం బిసి జోనల్ ఇంఛార్జ్, పోలాకి జెడ్పీటిసి, డా.ధర్మాన కృష్ణచైతన్య మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ఎవ్వరికీ లేని ప్రాధాన్యత వలంటీర్లకు మాత్రమే దక్కిందన్నారు. ముఖ్యంగా సచివాలయ కన్వీనర్లు, వార్డు వలంటీర్లు జగనన్న ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరిస్తే చాలన్నారు. రానున్న ఆరు నెలలు కాలం ఎంతో విలువైనదని వాలంటీర్ వ్యవస్థ నోరు విప్పాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్, కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి, ఆరంగి మురళీధర్, జెడ్పీటసి, చింతు అన్నపూర్ణ రామారావు, సుడా ఛైర్మన్, కోరాడ ఆశాలత, పొందరి కార్పొరేషన్ ఛైర్మన్, రాజాపు హైమావతి, వైసిపి ప్రతినిధులు, పాగోటి రాజారావు, లుకులాపు రవికుమార్, సదాశివుని కృష్ణ, బొబ్బాది ఈశ్వరరావు, సాంబశివరావు, పొట్నూరు సాయిప్రసాద్, సవర శైలజ, దండి జయప్రకాష, సురంగి నర్సింగరావు, యాబాజి రమేషు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాబుకు మేలు కోరుతూ టీడీపీ నాయకుల పూజలు

విశాలాంధ్ర-కొత్తూరు : ఉత్తరాంధ్రా, ఒరిస్సా ప్రజల ఇలవేల్పు రాయగడ లో వెలసిఉన్న శ్రీ మజ్జి గౌరమ్మ తల్లిని కొత్తూరు తెలుగుదేశం నాయుకులు గురువారం దర్శించుకున్నారు, మండలం టీడీపీ సీనియర్ నాయకులు నివగాం మాజీ సర్పంచ్ నూలు వీరబద్ర స్వామి ,మాజీ ఎంపీటీసీ బి.నీలాం నాయుడు అధ్వర్యంలో పలువురు మజ్జి గౌరమ్మ తల్లిని దర్శించి తమ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పై అక్రమంగా కేసు పెట్టి ఈ ప్రభుత్వం జైలు పాలుచే సింది నీలాపు నిందాలు తొలిగి కడిగిన ముత్యాం లా .మరల ప్రజల మధ్యకు రావాలని మజ్జి గౌరమ్మ తల్లిని వెడుకున్నట్లు టీడీపీ నాయుకులు ఇక్కడ మీడియాకు తెలిపారు.

జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభం

విశాలాంధ్ర -హిరమండలం: పాతపట్నం నియోజకవర్గ శాసన సభ్యురాలు రెడ్డి శాంతి ఆదేశాల మేరకు గొట్టా బ్యారేజ్ ప్రధాన ఎడమ కాలువ గొట్టపోలమ్మ తల్లి గుడి నుండి అంబావల్లి గ్రామం వరకు రహదారి కి ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్ పనులను గురువారం ఉదయం మండల వైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ పనులను ప్రారంభించారు. బుధవారం మండలం లోని పింద్రువాడ గ్రామం లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే రెడ్డి శాంతి రోడ్డు కి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను చూసి రోడ్డు పూర్తిగా విస్తీర్ణం తగ్గి ఉంటుంది వాహనాలు రాకపోకలకు పిచ్చి మొక్కలు వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని, వెంటనే పిచ్చి మొక్కలు తొలిగించాలని ఆర్ అండ్ బి జె ఈ ఈ బి గోపాల్ రావు ను ఆదేశించారు. దీంతో గురువారం ఉదయం నుంచి జేసీబీ సహాయం తో మెంటి నెన్స్ క్రింద పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జె ఈ బి గోపాల్ రావు, ఎం ఎల్ పురం సర్పంచ్ వంజరాపు చిరంజీవి, వైస్సార్సీపీ నాయకులు మీసాల రామారావు, సచివాలయ కన్వీనర్ లు గడియా సుదీర్, బూడి ఆదినారాయణ, బూర శ్రీనివాస్ రావు, తదితరులు ఉన్నారు.

ధరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీ ఉన్న ఆంగ్ల అధ్యాపకుని స్థానం భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ రబీన్‌కుమార్ పాఢి తెలిపారు. ఈ నెల 10లోపు ధరఖాస్తులు సమర్పిస్తే 11వ తేదీన సర్టిఫికేట్ల పరిశీలన ఇంటర్వ్యూలు ఉంటాయని, నమూన తరగతి బోధన చేయాల్సివుంటుందని అన్నారు. ఆంగ్లంలో కనీసం 55%మార్కులతో పి.జి పూర్తి చేసి, ఎస్.ఈ.టి ఉత్తీర్ణులై ఉండాలని, పి.హెచ్.డి ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కళాశాల సెలక్షన్ కమిటీ నిర్ణయం మేరకే అభ్యర్థుల ఎంపిక ఉంటుందని అన్నారు.

వెల్ఫేర్ స్టాంప్‌లపై నిరసన

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : కోర్టుల్లో న్యాయవాదులు కక్షిదారుల తరపున దాఖలు చేయాల్సిన ప్రతీ చిన్న పిటిషన్‌లకు విధిగా 20/-ల వెల్ఫేర్ స్టాంప్ అతికించాలనే బార్ కౌన్సిల్ నిర్ణయాన్ని న్యాయవాదులు వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులను బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.దేవరాజ్ ఆధ్వర్యంలో బహిష్కరించారు. పెంచిన ధరల వల్ల న్యాయవాదులు, కక్షిదారులు ఇబ్బందులు పడతారని, బార్ కౌన్సిల్ నిర్ణయాన్ని పునఃసమీక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎల్ నారాయణ, ఎన్వీఎస్ రంగారావు, బిచ్చు జగ్గారావు, గిన్ని సీతయ్య, ఏ.భైరాగి, నాగరాజ్ పాత్రో, డి.క్రిష్ణమూర్తి, జె.కామేష్, ఎస్.రమణయ్య, మురళజ బెహరా, బి.జి. గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి సురక్ష వైద్య సేవలు

విశాలాంధ్ర-నందిగాం : ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్న ఆశయంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపడుతుందని దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. మండలం పెద్దలను పల్లిలో సర్పంచ్ అట్టాడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ నడుపూరు శ్రీరామ్ మూర్తితో కలిసి ప్రారంభించారు. 72 మంది రోగులకు రూ.5 లక్షలు విలువ చేసే ఇన్సూరెన్స్ కార్డులను అందజేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యురాల అనిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఎడ్లవానిపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-జలుమూరు : మండలం ఏడ్లవాని పేటలో గురువారం వెంకటాపురం సచివాలయ వైద్య సిబ్బంది "జగనన్న ఆరోగ్య సురక్షా" సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా ప్రభుత్వం నిర్దేశించిన 7 రకాల ప్రాథమిక వైద్య పరీక్షలు చేస్తూ, పరీక్షల వివరాలను కేస్ షీట్ నందు నమోదు చేసి, సంభందిత రోగులకు అందించారు. సచివాలయ సీహెచ్ రమ్య, ఏఎన్ఎం నాగమణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

354 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-పలాస: మండలం రంగోయి గ్రామంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 354 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు 51 మంది, రక్తహీనతతో 78 మంది, కంటికి సంబంధించిన వ్యాధులు 84 మంది, మూత్ర సంబంధించి వ్యాధులు 120 మంది వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడివో ఎన్.రమేష్‌నాయుడు, రెంటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి సునీల్ కుమార్, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ విజయ్, సర్జరీ డిపార్ట్‌మెంట్ డాక్టర్ వెంకటేష్, డాక్టర్ దేవిశ్యామలాదేవి, సత్యవతి, రామారావు, కామేశ్వరరావు, గోపాలరావు, చిన్నారావు, తేజస్విని, రాణిప్రభ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేదలకు ఆసరాగా నిలిచిన డాడీ హెల్పింగ్ ఫౌండేషన్

ప్రతినెల ఉచితంగా నిత్యవసర సరుకులు పంపిణీకి శ్రీకారం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : అభాగ్యుల ఆకలి తీర్చి నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను అందజేసి తమ సేవా రితిని మరో మారు డాడీ హెల్పింగ్ ఫౌండేషన్ ప్రతినిధులు చాటుకుంటున్నారు. గురువారం నగరం శాంతినగర్ కాలనీ వద్ద పలు నిరుపేద కుటుంబాలకు చెందిన 60 మందికి నిత్యాపసర సరుకులుతో కూడిన కిట్లు సు పంపిణీ చేశారు. జర్నలిస్టుల ఐక్యవేదిక కన్వీసర్ శాసపు జోగినాయుడు, అరసవెల్లి పాలకమండలి సభ్యులు లోకలాపు గోవిందరావు లు ముఖ్య అతిథులుగా హాజరై నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం దాడి హెల్పింగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రభాస్ సూర్య సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పదిమందికి ఆసరా నిలవడం గొప్ప విషయం అన్నారు. ఇటువంటి వారికి దాతృత్వం కలిగిన దాతలు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. డాడీ హెల్పింగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రభాస్ సూర్య మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమంలో తమతో జి. భాగ్యం, బరాటం చక్రవర్తి, విజయ్, చిన్న సహకారంతో చేయడం జరిగిందన్నారు. నిత్యవసర సరుకులు అందుకున్న కుటుంబాలకు రేషన్ కార్డు మాదిరిగా ఓ కార్డు అందజేసి ప్రతినెల ఉచితంగా సరుకులసు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాడీ హెల్పింగ్ ఫౌండేషన్ సభ్యులు నాగేంద్ర, చక్రి, ప్రసాద్, బుడి, సాయి, న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్, సీనియర్ జర్నలిస్ట్ సీపాన రమేష్ కుమార్, న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ మేనేజర్ డాక్టర్ మణికంత రావు, పీపుల్ సేవ్ హెల్పింగ్ సొసైటీ వ్యవస్థాపకులు పిడుగు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులు విధులు బహిష్కరణ

విశాలాంధ్ర-ఆమదాలవలస: న్యాయవాదల హక్కులను కాలరాస్తూ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకు నేందుకు నిరసనగా ఆముదాలవలస బార్ కౌన్సిల్ అధ్యక్షులు కనితి విజయలక్ష్మి ఆధ్వర్యంలో న్యాయ వాదులు గురువారం నిరసన వ్యక్తం చేస్తూ విధులను బహిష్క రించారు. రూ 20/- విలువగల వెల్ఫేర్ స్టాంప్ ను గురువారం నుండి అన్ని పిటిషన్లు పై అతికించాలని, బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, అమరావతి, ఏక పక్షంగా నిర్ణయం తీసుకొని, న్యాయ వాదుల హక్కులు కాలరాస్తు తీసుకున్న నిర్ణయం పై నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు.బార్ అసోసి యేషన్ భవనం బార్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్ని సూర్యా రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశం లో తీర్మానం చేశారు. న్యాయ వాదులు ఎవ్వరూ %=ం% 20/- విలువ గల వెల్ఫేర్ స్టాంప్ ఏటు వంటి పిటిషన్ పై అతికించవద్దని, అలాగే గురు శుక్రవారాలు కోర్టు విధులు భాహిస్కరణ చేయాలని నిర్ణయించారు. ప్రధాన కార్యదర్శి డిస్ట్రిక్ట్ బార్ అసోసియేషన్ సూచనల మేరకు విధులు బహిష్కరిస్తున్నట్లు వివరించారు. సీనియర్ జూనియర్ న్యాయవాదులు విధులు బహిష్కరించిన వారిలో ఉన్నారు.

పోరాటం ఆగదు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే పోరాట క్రమంలో జరిగిందని, రాష్ట్ర ఉన్నతి కోసం పార్టీ అధినేత కేంద్ర ప్రభత్వాలతో పోరాటాలు సాగించిన వ్యక్తి అని, అతనిపై అక్రమ కేసులు పెట్టి నిర్భధించి హింసిస్తే, న్యాయం జరిగే వరకూ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలుగుదేశం శ్రేణులు స్పష్టం చేసాయి. నారా చంద్రబాబు నాయుడు అరెస్టు నేపధ్యంలో ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ ఆధ్వర్యంలో పట్టణంలో చేపట్టిన నిరాహార నిరసన దీక్ష 23వ రోజుకు చేరుకుంది. గురువారి నాటి దీక్షలో మాజీ ఏ.పి.ఎం. అధ్యక్షుడు సాడి సహదేవ్, బోర ప్రసాద్, అంబటిఈశ్వర్, పెదీన బాబ్జి, దక్కత కామేష్. పెద్దిన దుర్యోధన, చినపాన సారధి, చినపాన నాగరాజు, బదకల గణపతి, పరపటి పరశురాం, పైల హేమరాజు, ఆశి శంకర్, పాతిర్ల చంద్రశేఖర్, కూన అన్నపూర్ణమ్మ, దామోదర బెహరా తదితరులు పాల్గొనారు. తమ నాయకున్ని జైలులో పెట్టడం తప్పుడు కేసులు బనాయించడం అక్రమంగా జరిగాయని తక్షణం అతని పై కేసులు ఉపసంహరించి విడుదల చేయాల్సిందేనని డిమాండ్ చేసారు. పట్టణ కార్యదర్శి నందిక జానకిరావు, 22వ వార్డు కౌన్సిలర్ కాళ్ళ దిలీప్, బి.సి సాధికార సమితి కన్వీనర్ కొండా శంకర్, మాజీ ఎమ్పీపీ దక్కత డిల్లీరావు, ఎం.సూర్యనారాయణ, సాడి డిల్లీరావు, ఎల్.పద్మనాభం, రెయ్యి జానకిరావు తదితరులు తోడుగా నిలిచారు.

కొరసవాడలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-పాతపట్నం : మండల కొరసవాడ గ్రామంలో గురువారం జగసన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐటీడీఏ పీవో కల్పనా కుమారి పాల్గొని వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని, అదే విధంగా ఆరోగ్య కార్డు పై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాకుండా ప్రైవేట్ ఆసుపత్రిలో కూడా విలువైన ఉచిత వైద్యం పొందవచ్చునని ఆరోగ్య సురక్షి లో పాల్గొన్న ప్రజలకు ఆమె వివరించారు. గ్రామ సర్పంచ్ జక్కర ఉమా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, జె ఎస్ సి కన్వీనర్లు ఏనుగు తల సూర్యం, వైద్యులు డాక్టర్ సదాశివ,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గురాడి అప్పన్న, ఎంపీపీ ప్రతినిధి దొర పార్వతీశం, ఎఎం సి వైస్ చైర్మన్ ఎం తాతయ్య,నీలమణి దుర్గా ఆలయకమిటీ సభ్యులు పడ్డ నేతాజీ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, సర్పంచులు పణుకు మోహనరావు, శిష్ట తులసి నాయుడు లతో పాటు వైద్య సిబ్బంది సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

రాక్షస పాలన పోవాలి.. చంద్రబాబు పాలన రావాలి

టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఆంధ్ర రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ రాక్షస రాజ్యం పోయి చంద్రబాబు సైకిల్ రాజ్యం కోసం రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని జిల్లా టిడిపి అధ్యక్షులు కోన రవికుమార్ అన్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా బాబుకు తోడుగా మేము సైతం అంటూ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ చంద్రబాబు పేరు వింటే తాడేపల్లి ప్యాలెస్ లో ఉన్న జగన్మోహన్ రెడ్డికి, వైసీపీ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుడుతోందని, ఒక్క అవకాశం అంటూ మోసపూర్తి వాగ్దానాలతో మాయ మాటలతో ప్రజలను సమ్మించి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి అభివృద్ధిని మరచి అరాచకాలు చేస్తున్నాడని, వైసీపీ ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించిన వారిపై నియంతలా కేసులు బనాయిస్తు న్నారని ఉన్నారు. వైసిపి ప్రభుత్వ అరాచకాలపై పోరాడుతున్న చంద్రబాబుపై ఎలాంటి ఆధారాలు లేకున్నా అరెస్టు చేసి రిమాండుకు పంపారని, రాష్ట్రంలో చదువుకున్న యువకు లను నైపుణ్య వంతులుగా తీర్చిదిద్ది వారికి సరైన టువంటి ఉద్యోగ అవకాశాలు కల్పిం చాలని దృక్పథంతో నైపుణ్య సంస్థలను తీసుకువచ్చి శిక్షణ ఇచ్చి రెండు సంవత్సరాల కాలంలోనే నైపుణ్య వంతులు అత్యధికంగా ఉన్న రాష్ట్రంగా తీర్చిదిద్దిన మహానాయకుడు చంద్రబాబు అని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించక పోగా చంద్రబాబుపై అక్రమ కేసులు బనా యించాడని, వైసీపీ ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులను ప్రజల ఆశీస్సులు అదిరాభి మానాలతో చంద్రబాబు ఎదుర్కోవడం జరుగుతుందని, రానున్న ఎన్నికల్లో వైసీపీ తుడిచి పెట్టుకు పోవడం ఖాయమన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు సంపత్ రావు మురళి, మండల పార్టీ అధ్యక్షులు నూకరాజు, సనపల దిల్లేశ్వరరావు, తమ్మినేని గీత, బోయిన సునీత, ఎన్ని శ్రీదేవి, కూన రాజ్యలక్ష్మి, మొదలపలస రమేష్, బోర గోవిందరావు, బొడ్డేపల్లి విజయ్ కుమార్ కొండబాబు, గొండు రవి, పార్టీలోని వివిధ శ్రేణుల ప్రతినిధులు, సర్పంచులు ఎంపీటీసీలు అభిమానులు నిరసన దీక్షలో పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను కమీషనర్ సిద్ధార్థ జైన్ సందర్శన

విశాలాంధ్ర-రణస్థలం : మండలం తెప్పలవలస గ్రామ సచివాలయం పరిధిలోని తెప్పలవలస గ్రామంలో 'సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి 'జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ఈ కార్యక్రమంలో భాగంగా "జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, స్పాట్ రిజిస్ట్రేషన్, కేస్ షీట్ కౌంటర్, ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్, మందుల పంపిణీ కౌంటర్ ను ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్, జగనన్న ఆరోగ్య సురక్ష నోడల్ అధికారి, గ్రామ, వార్డు సచివాలయం కమీషనర్ సిద్ధార్థ జైన్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించాలని, సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలకు ఆనందం అందించాలనే గొప్ప సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. పేదవాడు ధనవంతుడితో సమానంగా వైద్యం పొందేందుకు ఆరోగ్యశ్రీ రూపొందించిన ఘనత దివంగత నేత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కే దక్కుతుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, రణస్థలం మండలం ఎంపీపీ ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, జడ్పీటీసీ టొంపల సీతారాం,వైస్ ఎంపీపీ మైలపల్లి కామరాజు,శ్రీకాకుళం డీఎంహెచ్‌వో మీనాక్షి, రణస్థలం మండలం ఎంపీడీఓ రమణమూర్తి,డాక్టర్లు కృష్ణచైతన్య,సుమన్,గిరిబాబు, రజని,రణస్థలం మండలం వివిధ శాఖల అధికారులు,తెప్పలవలస పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి బొమ్మలాట శ్రీరాములు, తెప్పలవలస, గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, వైద్య సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సానుభూతి కోసం డ్రామాలు ఆడవలసిన అవసరం తమకు లేదు : గుండ దంపతులు

విశాలాంధ్ర-అరసవల్లి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పై అక్రమ కేసులు పెట్టి నిర్బంధించే సందర్భంలో రాష్ట్రంలోనే కాకుండా దేశ, విదేశాల్లో ప్రజలు ముందుకు వచ్చి ఖండిస్తున్నటువంటి విషయం ప్రజలందరూ గమనిస్తున్నారని గుండ దంపతులు తెలియజేశారు. గురువారం స్థానిక అరసవల్లిలోని వారి స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ దీనికి కారణం 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా చేయడంతో పాటు, సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉండడం ఒకవైపు అయితే, కనీసం సాధారణ వ్యక్తికైనా అనుసరించే సహజ న్యాయసూత్రాలను కూడా పాటించకపోవడమే అని అభిప్రాయపడ్డారు. నిన్న వమరవెల్లిలో జరిగిన గడపగడప కార్యక్రమంలో రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు తెలుగుదేశం పార్టీని ఉద్దేశించి తెలుగుదేశం నాయకులు సానుభూతి రావాలని డ్రామాలాడుతున్నారడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు డ్రామాలాడుతున్నారనే నైతిక హక్కు ధర్మానికి లేదని ప్రజలు డబ్బులు తింటే శిక్ష అనుభవించక తప్పదు అన్న మాటలు చిత్తశుద్ధితో స్వాగతిస్తున్నామని, మన నడవడి బట్టి ఎవరు నీతిమంతులు, ఎవరు అవినీతిపరులు అన్న విషయం ప్రజలకు తెలుసు అని తెలియజేశారు. సత్యమేవ జయతే భారతీయ జీవన విధానంలో విశ్వసించిన ఆర్యోక్తి అని ఆ సూక్తులోనే భావోద్వేగాన్ని అర్థం చేసుకొని ఆ విశ్వాసంతోనే మనమంతా ముందుకు వెళ్దామని తెలియజేశారు.

అన్ని దానాల్లోను అన్నదానం గొప్పది

- 169వ రోజు అన్నా క్యాంటీన్ కొనసాగింపు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: అన్ని దానాల్లోనూ అన్నదానం గొప్పదని, అన్నార్తుల కోసమే అన్నాక్యాంటీను ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరుస్తామని టిడిపి నియోజకవర్గ యువ నాయకులు, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్ ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ అన్నారు. టీడీపీ యువనాయకులు,ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నాక్యాంటీన్ గురువారం 169వ రోజు కొనసాగించారు. అలాగే పాత బస్టాండ్ లో 169వ, రోజు కూడా అన్న క్యాంటీన్ ను నిర్వహించారు. అలాగే మొబైల్ వ్యాన్ల ద్వారా నగరంలో పల్చోట పేదలకు నిరాశ్రయులకు భోజనాలను అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ, మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వం 2024 లో అధికారంలోకి వస్తుందన్నారు. 2024 లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మరలా అన్నా క్యాంటీన్లను కొనసాగిస్తారని చెప్పారు. అన్న క్యాంటీన్ ల ద్వారా ప్రతిరోజు జిల్లాలో వేలాది మంది కడుపు నింపుకునే వారన్నారు. చంద్రబాబునాయుడు మరలా ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అనుకూలమైన పాలన అందిస్తారని, నేటి వైస్సార్సీపీ పాలనలో రాష్ట్రంలో పెరిగిన నిత్యావసరధరలతో పేదలు, సామాన్యుల బతుకులు చిన్నాభిన్నమైనవని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 545 మంది అన్నార్తులు భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సర్ అంబటి లక్ష్మి రాజ్యం గారు,రావుల గాంధీ, రఫీ, శాంత,కిషోర్, అప్పలరాజు, చింతు సతీష్ తదితరులు పాల్గొన్నారు.